www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 2 జూన్ 2025
5
ఏలూరు

నేడు చింతలపూడిలో పిజిఆర్ఎస్

చింతలపూడి : ఈ నెల రెండో తేదీ సోమవారం చింతలపూడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చింతలపూడిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందించాలని పేర్కొన్నారు. ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టరేట్‌లో కూడా యథావిధిగా సంబంధిత అధికారులతో గ్రీవెన్స్ స్వీకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలనుకుంటే 1100 నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

ఖరీఫ్‌కు వేళాయే..!

గోదావరి నుంచి డెల్టా పంట కాలువలకు సాగునీరు విడుదల

విజ్జేశ్వరం వద్ద నీరు విడుదల చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

రెండు జిల్లాల్లో దాదాపు మూడు లక్షల ఎకరాలకుపైగా సాగు

మెట్ట ప్రాంతంలో ప్రారంభమైన నారుమడుల హడావుడీ

రుతుపవనాల రాకతో సాగుకు అనుకూల వాతావరణం

కౌలురైతుకు ఖరీఫ్ రుణాలు అందేనా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు సమయం ఆసన్నమైంది. డెల్టాలోని పంట కాలువలకు ఆదివారం జల వనరుల శాఖ అధికారులు సాగునీరు విడుదల చేశారు. విజ్జేశ్వరం వద్ద ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ ఎస్ఇ స్వామి, ఇఇ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సాగునీటి సంఘం కమిటీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురళీకృష్ణంరాజు రైతు ప్రతినిధుల ఆధ్వర్యంలో అధికారులు పూజలు నిర్వహించి ఉదయం 9.30 గంటలకు సాగునీరు విడుదల చేయడం జరిగింది. పలుచోట్ల కాలువల ఆధునికీకరణ పనులు జరుగుతుండడంతో ప్రస్తుతం 500 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇప్పటికే రుతుపవనాల రాకతో వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లబడింది. పంట కాలువలకు సాగునీరు విడుదల చేయడంతో ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఖరీఫ్‌లో ఏలూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలు, పశ్చిమలో 2.10 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టనున్నారు. డెల్టా పంట కాలువల కింద దాదాపు రూ.మూడు లక్షల ఎకరాల్లో సాగు సాగనుండగా, మిగిలిన ఆయుకట్టు మెట్ట ప్రాంతంలో చెరువులు, బోర్ల కింద సాగనుంది. ఇప్పటికే మెట్ట ప్రాంతంలో రైతులు నారుమడులు వేసేందుకు పనులు ప్రారంభించారు. పంట కాలువలకు సాగునీరు విడుదలతో డెల్టాలోనూ నారుమడులు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. తక్కువ స్థాయిలో సాగునీరు విడుదల కావడంతో శివారు పొలాలకు నీరు చేరే సరికి ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో నారుమడులు త్వరితగతిన పూర్తవుతాయా, లేక ఆలస్యమవుతాయా అన్న సందిగ్ధత నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న డెల్టా ఆధునికీరణ పనులు పూర్తికావడానికి వారం, పది రోజులుపైగా పట్టనుంది. తెలుస్తోంది. అప్పటివరకూ సాగునీరు కిందకు వెళ్లేందుకు తీవ్ర ఆటంకం ఏర్పడనుంది.

విజ్జేశ్వరం వద్ద సాగునీరు విడుదల చేసిన అధికారులు

ముందస్తు సాగుకు అనుకూల వాతావరణం

ఖరీఫ్‌లో ముందస్తుగా సాగు ప్రారంభిస్తే రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని 2014-19లో టిడిపి ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేసింది. ఖరీఫ్‌లో ముందస్తు సాగు ప్రారంభిస్తే మూడో పంటగా వేసవిలో అపరాల పంటలు వేసుకోవచ్చని రైతులకు అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించిన పరిస్థితి నెలకొంది. అప్పట్లో జూన్ ఒకటిన పంట కాలువలకు సాగునీరు విడుదల చేసినా వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా రైతులు సాగుకు ముందుకు రాని పరిస్థితి ఉండేది. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించాయి. దాదాపు పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంది. దీంతో రైతులు వెంటనే ఖరీఫ్ సాగు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితి. సాగునీరు వేగంగా కిందకు పారితే రైతులు త్వరితగతిన నారుమడులు వేసే అవకాశం ఉంది. అధికారులు సరైన ప్రణాళికతో ముందుకు సాగితే ఖరీఫ్ సాగు ముందుగానే ప్రారంభం కానుంది. దీంతో పంటకోతల సమయంలో వచ్చే తుపాన్లు, వరదల నుంచి పంటను కాపాడుకోవచ్చు. రబీ సాగు సైతం ముందుగా ప్రారంభమయ్యే పరిస్థితి ఉంటుంది. దీంతో వేసవిలో మూడో పంటగా అపరాల సాగును రైతులు చేపట్టే అవకాశం ఉండనుంది. అనుకున్న ప్రకారం జూన్ ఒకటో తేదీన కాలువలకు సాగునీరు విడుదల చేశారు. నారుమడులు సైతం త్వరతగతిన వేసేలా రైతులకు అవగాహన కల్పిస్తే అన్నదాతకు మేలు జరుగుతుందని చెప్పొచ్చు.

కౌలురైతులకు రుణాలిస్తారా..

ఖరీఫ్' సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నా ఇప్పటికీ కౌలురైతులకు సంబంధించిన కౌలుకార్డుల జారీ ప్రక్రియ పూర్తికాలేదు. అరకొరగానే కౌలుకార్డుల జారీ సాగింది. ఖరీఫ్ పంట సాగు చేయాలంటే కౌలు రైతులకు పెట్టుబడులు అవసరం. కౌలు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందిస్తే కౌలు రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కౌలు రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటే రెండు జిల్లాలో మూడు లక్షల మంది కౌలు రైతులకు మేలు జరగనుంది.

కచ్చితమైన తూకంతో నాణ్యమైన సరుకులు అందించాలి

జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

రేషన్ షాపుల ద్వారా కచ్చితమైన తూకంతో, నాణ్యమైన సరుకులు ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రేషన్ డీలర్లకు సూచించారు. స్థానిక తంగెళ్లమూడిలోని యు.భ్రమరాంబకు చెందిన 126 నెంబర్ రేషన్ షాపు, కర్రి మంగకు చెందిన 127 నెంబర్ రేషన్ షాపుల్లో ప్రజలకు రేషన్ పంపిణీ ఆదివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని 1,123 రేషన్ దుకాణాల ద్వారా 6 లక్షల 20 వేల 146 కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 65 సంవత్సరాల వయసు పైబడిన వారికి, వికలాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రజలకు సక్రమమైనరీతిలో రేషన్ సరుకులు అందించాలని రేషన్ షాపుదారులను కలెక్టర్ ఆదేశించారు. రేషన్ షాపుల్లో అందించే సరుకుల ధరల వివరాలు, స్టాక్ వివరాలను తప్పనిసరిగా బోర్డులో తెలియజేయాలన్నారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ, సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకూ రేషన్ షాపు తప్పనిసరిగా తీసి ఉంచాలన్నారు. రైస్ కార్డుదారులకు 15వ తేదీ వరకూ సరుకులు అందించాలన్నారు. ఈ-పోస్ యంత్రంలో కార్డుదారులు వివరాల నమోదు, బియ్యం తూకం వేసే విధానాన్ని జిల్లా కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, తహశీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహశీల్దార్ రమేష్, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రాజులపాటి గంగాధర్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలో సరుకుల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్

పెరుగుతున్న కోవిడ్ కేసులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

దేశంలో కరోనా కేసులు పెరుగుతున్ననందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. జనరద్దీ ప్రాంతాల్లో, హాస్పిటల్లో, రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్, ఎయిర్ పోర్టులో మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణులు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. విదేశాల నుంచి స్వదేశానికి వచ్చిన వారు కోవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. మాస్కులు, పిపిఇ కిట్లు అందుబాటులో ఉంచాలని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ హాస్పటల్లో కోవిడ్‌ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లూ చేయాలని, మెరుగైన వైద్యానికి వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. కోవిడ్‌ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అనుమానాస్పద కేసులకు అన్ని రకాల వైద్య పరీక్షలూ నిర్వహించాలని సూచించారు. ప్రజలంతా మాస్క్, శానిటేషన్, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవచ్చన్నారు.

మాదక ద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత

5కె వాక్ థాన్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్

ప్రజాశక్తి - ఏలూరు

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. ఆదివారం నషాముక్త్ భారత్ అభియాన్, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ, పోలీస్, ఎక్సైజ్, ఈగిల్ టీమ్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సర్ సిఆర్ఆర్ మహిళా కళాశాల నుండి ఇండోర్ స్టేడియం వరకూ నిర్వహించిన 5కె వాక్ థాన్‌ను కలెక్టర్ కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. వాక్‌థాన్‌లో సుమారు 600 మందికి పైగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు 1972 స్టేట్ టోల్ ఫ్రీ నెంబరు, నేషనల్ టోల్ ఫ్రీనెంబరు 14446లకు అందించాలని కోరారు. జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలూ, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా జూన్ 1 నుండి 26వ తేదీ వరకు మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కల్పించుకుని దాన్ని ఇతరులకు తెలియజేయాలని సూచించారు. తమ నియోజకవర్గ పరిధిలోని విద్యాసంస్థల్లో పెద్దఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి సరఫరాను నియంత్రించేందుకు ఎక్సైజ్, పోలీస్ తదితర శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

5కె వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, ఎంఎల్ఎ చింతమనేని

వాక్‌థాన్‌లో ప్రతిభ కనపర్చిన వారికి మెడల్స్ బహూకరణ..

వాక్ థాన్ కార్యక్రమంలో ప్రతిభ కనపర్చిన ఐదుగురు పురుషులకు, ఐదుగురు మహిళలకు కలెక్టర్ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి నక్కా సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఎం.ముక్కంటి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డిఎస్‌పి, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణం వేగవంతం

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

జిల్లాలో ఆప్షన్-3 ఏజెన్సీల గృహ నిర్మాణాల లక్ష్యాన్ని ఈ నెల 15వ తేదీలోగా చేరుకోవాలని సంబంధిత అధికారులను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా హౌసింగ్ సిబ్బంది హౌసింగ్ లేఅవుట్‌లో ఉన్న ఆప్షన్-3 ఏజెన్సీల గృహ నిర్మాణ ప్రగతిపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు నుంచి జిల్లా గృహ నిర్మాణ అధికారి, పలువురు హౌసింగ్ ఇంజినీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్-3 కింద 18,849 ఇళ్లు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3,225 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారన్నారు. రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్‌కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జూన్ 15వ తేదీ వరకు ఆప్షన్-3 ఏజెన్సీ వారిగా ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించారు. సదరు లక్ష్యాలను పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ సిబ్బంది సకాలంలో మెటీరియల్స్, బిల్లులు అందించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణ, హౌసింగ్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు సరికాదు

పెంచేలా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమశేఖర్

ప్రజాశక్తి - చింతలపూడి

కేంద్ర ప్రభుత్వం పామాయిల్ దిగుమతి సుంకం 27.5 నుంచి పది శాతం తగ్గించి 17.5 చేయటం పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్, గోద్రెజ్ పామాయిల్ ఏరియా అధ్యక్షుల పెన్మత్స రామరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఎర్రగుంటపల్లి రాధా గార్డెన్‌లో పామాయిల్ రైతుల సమావేశం వారి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ రైతులను దృష్టిలో పెట్టుకుని పామాయిల్‌కు దిగుమతి సుంకం 50 శాతం తగ్గకుండా చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కోరారు. అలాగే పామాయిల్ ఉత్పత్తి వ్యయం టన్నుకు 20 వేల వరకు ఉన్నందున కనీసం మద్దతు ధర టన్ను రూ.22 వేలకు తగ్గకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. క్రూడాయిల్ ధర టన్ను రూ.1.25 లక్షలు తగ్గకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఒప్పించి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ మూడు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించి కలెక్టర్‌కు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుకు, హార్టికల్చర్ ఆఫీసర్స్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ సమస్యపై భవిష్యత్తులో ఉద్యమం తీవ్రతరం చేయడానికి రైతులందరూ సమాయత్తంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నేతలు, రైతులు

మిగులు భూములు సాగుచేస్తున్న

గిరిజన పేదలకు హక్కులు కల్పించాలి

ప్రజాశక్తి - టి.నర్సాపురం

ఎర్రకాలువ మిగులు భూములు సాగుచేస్తున్న గిరిజన పేదలకు సాగు హక్కులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.జీవరత్నం, గుడెల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు. మండలంలోని సాలిగూడెంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మిగులు భూములు పోరాట నాయకులు సాగుదారులతో సిపిఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సాగులో ఉన్న గిరిజనులకు, పేదలకు హక్కులు కల్పించాలన్నారు. మిగులు భూములు పేదలకు ఇవ్వాలని, ఇరిగేషన్ అధికారులు ఎక్సాల్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూముల్లో బోర్లు వేసుకోవడానికి కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. భూస్వాముల ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. తొలకరి పంటల విషయంలో అందరూ సిద్ధపడి సాగు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకురాలు మడకం సుధారాణి, బొద్దుల గంగాభవాని సరియం దుర్గమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యకాస నేతలు

నేడు ఇడా ఛైర్మన్‌గా శివప్రసాద్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా పెద్దిబోయిన వాణి వెంకట శివప్రసాద్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికి సంబంధించి ఏలూరులోని చలసాని గార్డెన్స్‌లో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గత మే నెల పదో తేదీన ఇడా ఛైర్మన్‌గా శివ ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం శివప్రసాద్ ఇడా ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

చెరువుల మనుగడ ప్రశ్నార్థకం..!

ఆక్రమణలకు గురవుతున్న వైనం

పట్టించుకోని అధికారులు

ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు వేడుకోలు

ప్రజాశక్తి - ముసునూరు

మెట్ట ప్రాంతోంలో సాగు, తాగు నీటికి జీవనాడులుగా ఉన్న చెరువులు అభివృద్ధికి నోచుకోకపోవడంపై ప్రజలు, రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఎన్నో తరాల క్రితం తవ్విన చెరువుల రూపురేఖలే మారిపోయాయని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం చెరువులు తాగు, సాగు నీటికి ఉపయోగపడని పరిస్థితిలో ఉన్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఇప్పటికీ చెరువులోని సాగు నీరు ద్వారా పంటలు పండించుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు, రైతులు తాగునీటికి, సాగునీటికి విద్యుత్ బోర్లను వినియోగించుకుంటున్నారు. బోర్లు పని చేయాలంటే చెరువుల్లో నీటి నిల్వలు ఉండాలి. నీటి నిల్వలు ఉంటేనే భూగర్భ జలాలు పెరిగి బోర్లు పని చేస్తాయి. చెరువుల్లో నీరు నిల్వ లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి విద్యుత్ బోర్లు పని చేయని పరిస్థితి నెలకొంది. గతంలో కొన్నేళ్ల క్రితం పరిశీలిస్తే చెరువులను పవిత్రంగా చూసుకుని తాగునీటి చెరువుల వలే చాలా శుభ్రంగా ఉంచుకునేవారు. ఎవరైనా చెరువులో అపరిశుభ్రత వాతవరణం సృష్టిస్తే వారిని పెద్దల్లోకి పిలిపించి తప్పు కట్టించేవారు. అలాంటి చెరువులు నేడు కబ్జాలకు గురికావడంతో పాటు, చెరువుల్లోనే అక్రమ కట్టడాలు, పంటలు పండించడం వంటివి చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల వల్ల చెరువుల మనుగడ ప్రశ్నార్థకమైంది. ఏ ప్రభుత్వం అధికారంలోకొచ్చినా చెరువుల అభివృద్ధిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పలువురు వ్యక్తులు అధికార పార్టీ నాయకులను మచ్చిక చేసుకుని చెరువులను కబ్జా చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు.

కనుమరుగయ్యే ప్రమాదంలో చెరువులు

జీవనాడులుగా ఉన్న చెరువుల రూపురేఖలు ఇప్పటికే మారిపోయాయని, ఆక్రమణలకు గురవ్వడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. చెరువులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు పంటలకు నీరందక నష్టాలను చూస్తున్నారు. ఒకప్పుడు వర్షాకాలం సీజన్‌లో వర్షాల వల్ల చెరువులన్నీ నీటితో నిండిపోయేవి. చెరువులో నీరు వేసవిలో పలు అవసరాలకు ఉపయోగపడడమే కాకుండా, తొలకారిలో వేసే నారుమళ్లకు, మరికొన్ని పంటలకు కూడా ఉపయోగపడేవి. కాని చెరువులు ప్రస్తుతం ఆక్రమణలకు గురికావడంతో నీటి సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయింది. మండలంలోని 16 గ్రామాల్లో సుమారు 1,139 చెరువులున్నాయి. అవి అన్ని ఆక్రమణకు గురయ్యాయి. మండల కేంద్రమైన ముసునూరులో నల్ల చెరువు సుమారు 83 ఎకరాల్లో ఆక్రమించుకుని బోర్లు కూడా వేసి పంటలు పండిస్తున్నారు. దేవర చెరువు, బుడ్డ కొత్త చెరువు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని గ్రామాల్లో అన్ని చెరువులు ఆక్రమణదారుల చేతులోకి వెళ్లాయి. అధికారులు ఆక్రమణలు తొలగించడంలో హడావుడి తప్ప ఆచరణలో లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. రాజకీయ నాయకుల జోక్యం వల్ల అధికారులు ఆక్రమణదారుల జోలికి పోవడం లేదని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఆక్రమణలోని చెరువులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దీనిపై ఇరిగేషన్ ఎఇని వివరణ కోరగా మండలంలో ఆక్రమణకు గురైన చెరువుల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. ఉన్నతాధికారుల ద్వారా ఆక్రమణలు తొలగిస్తాం.

ఆక్రమణకు గురైన ముసునూరు నల్ల చెరువు

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు ఆదివారం ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ముందుగా చిన్నారులకు చదవటం మాకిష్టం సందర్భంగా పుస్తక పఠనంలోని వివిధ రకాల నీతి కథలను చదివించడం, కథలు చెప్పించడం వంటివి చేశారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి చిన్నారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు గ్రంథాలయాలు విజ్ఞాన ఘనులు, విజ్ఞాన సముపార్జనాలు, విజ్ఞాన నిలయాలు, తరచూ ఖాళీ సమయాన్ని వృధా చేసుకోకుండా, సమ్మర్ క్యాంపు అనంతరం కూడా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానవంతులు కావాలన్నారు. ప్రతిఒక్క విద్యార్థి గ్రంథాలయం సభ్యత్వం పొందాలని కోరారు. అనంతరం చిన్నారులకు సందడిగా సరదా ఫన్నీగేమ్స్ ఆడించారు. ఈ శిక్షణ తరగతులను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ విటి.సందీప్‌కుమార్, బివిఎస్.లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన తరగతుల్లో విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - మండవల్లి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సందడి వాతావరణం నెలకొంది. 2004-2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అప్పటి విద్యార్థులు పాఠశాలకు చేరుకుని ఆనాటి ఆటపాటలను మధుర స్మతులను జ్ఞాపకం చేసుకుంటూ చిన్నపిల్లలగా మారిపోయి ఆనందోత్సాహాల నడుమ తేలి ఆడారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ యోగక్షేమాలు తెలుసుకొని కుటుంబాలను పరిచయం చేసుకుంటూ సందడి చేశారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను వేదికపై దుశ్శాలువలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

ఉత్సాహంగా చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక ఏలూరు బాలల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా స్వచ్ఛాంధ్ర 2047 అనే అంశంపై విద్యార్థులకు ఆదివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. బాలల గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కారం శెట్టి రమేష్ బాబు, డ్రాయింగ్ సర్ జి.పవన్‌కుమార్, రికార్డ్ అసిస్టెంట్ ఎం.కీర్తి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, కథలు చెప్పే పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి ఈ నెల ఆరో తేదీన ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించనున్నట్లు గ్రంథాలయ నిర్వహణకురాలు ఎం.శోభ తెలిపారు.

తాగునీటి కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఏజెన్సీ గ్రామాల్లో తాగునీటి కష్టాలు తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు తెలిపారు. ఆదివారం జల జీవన్ మిషన్ నిధుల నుంచి మంజూరైన సుమారు రూ.మూడు కోట్లకు పైగా నిధులతో నిర్మించనున్న మండలంలో నిబర్రింకలపాడు, జీలుగుమిల్లిలోని భగత్ సింగ్ కాలనీ, సిర్రివారిగూడెం, రౌతుగూడెం, మడకంవారిగూడెం, పి.అంకంపాలెం, అంకన్నగూడెం, ములగలంపల్లి, పి.రాజవరం, గోపాలపురం గ్రామాల్లో తాగునీటి వాటర్ ట్యాంక్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కష్టాలు లేకుండా ప్రజలకు సురక్ష తాగు నీరందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో మరిన్ని నిధులు తీసుకొచ్చి మారుమూల ఏజెన్సీ గ్రామాలాభివృద్ధికి కూడా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జగదాంబ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నిఖిల్ మధు శరణ్, ఆర్‌డబ్ల్యు ఎస్‌ఎఇ వినయ్, టిడిపి, జనసేన మండలాధ్యక్షులు ఎస్.సాయి, పి.రాము, కూటమి నాయకులు జి.రవికుమార్, సాంబ, సత్యనారాయణ కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

'మానవత' నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - భీమడోలు

మానవత స్వచ్ఛంద సంస్థ భీమడోలు శాఖ 2025-26 సంవత్సరపు నూతన అధ్యక్షులుగా అల్లాడ ప్రసాదరావు ఎంపికయ్యారని, ప్రస్తుత అధ్యక్షులు గుడివాడ సీతారామాంజనేయులు తెలిపారు. భీమడోలు శాఖ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో 2025- 26 సంవత్సరపు నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులతో పాటు, ఉపాధ్యక్షులుగా అడబాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా చిలపర్తి ఆదినారాయణ, ఉప కార్యదర్శిగా పున్నం గోపీ, కోశాధికారిగా గోనుగుంట రమణశంకర్, వివిధ విభాగాల ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బంటు గణేష్‌కుమార్, రామిశెట్టి రామన్న, సిహెచ్.రాజేష్, వి.ధర్మరాజు ఎన్నికయ్యారని భీమడోలు శాఖ అధ్యక్షులు సీతారామాంజనేయులు తెలిపారు.

యోగాంధ్రలో మాజీ సైనికులు

ప్రజాశక్తి - ఏలూరు

కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి అదేశాల మేరకు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెవి.సాయిప్రసాదరావు తెలిపారు. స్థానిక కోటదిబ్బలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం భవనంలో జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కేతినేని భాస్కరరావు, కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ యోగా గురువు ఎక్స్ సార్జంట్ కె.ఆదినారాయణ యోగా శిక్షణ ఇచ్చారు. సుమారు 25 మంది మాజీ సైనికులతో పాటు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాదరావు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని వెలగపాడు పంచాయతీలో లో ఓల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించినట్లు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని వెలగపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలగపాడులో లోఓల్టేజ్ సమస్యను ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి రెండు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేశారని తెలిపారు. ఎంపీ మహేష్ కుమార్ చొరవతో లోఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జలపాలు, విఆర్‌ఒ దత్తుల, శీలం సాయివినయ్, జాజుల బుచ్చిబాబు, జోనుబోయిన భాషా, సిద్ధిరాజు, సూరిబాబు, అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కరాటం జలాశయం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని కొంగవారిగూడెంలో శ్రీ కరాటం జలాశయం అభివృద్ధికి కృషి చేస్తానని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ చెప్పారు. జలాశయం గేట్ల మరమ్మతులకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'పేదల పెన్నిధి సిఎం సహాయ నిధి'

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

సిఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి అని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని 12 మంది లబ్ధిదారులకు రూ.ఎనిమిది లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

4న 'వెన్నుపోటు దినం' : వైసిపి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

మాజీ సిఎం జగన్ ఆదేశాల మేరకు ఈ నెల నాలుగో తేదీన వెన్నుపోటు దినంగా ప్రకటిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు తెలిపారు. ఏలూరులోని వైసిపి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన మోసాలపై, అరాచకాలపై అన్యాయాలపై నిరసన గళం వినిపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా పరిశీలకులు వంకా రవీంద్రనాథ్, పలు నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలపూడి : కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తుందని వైసిపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జానకిరెడ్డి, చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు అన్నారు. మండలంలో వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జూన్ నాలుగో తేదీ వెన్నుపోటు దినంగా వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

వలల చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి - టి.నరసాపురం

చేపలు పట్టే వలల చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎం.జయబాబు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొర్రంపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులు మే నెల 29వ తేదీన చేపల వేటకు వెళ్లి వంద వలలు అక్కడే ఉంచారు. మరుసటి రోజు వెళ్లి చూడగా గుర్తు తెలీని వ్యక్తులు అపహరించుకుపోయారని బాధితుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వడాలిలో టీవీ చోరీ

ముదినేపల్లి : మండలంలోని వడాలి గ్రామంలో టీవీ చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన దేవరకొండ సత్యనారాయణ వరప్రసాద్‌కు కంటి సమస్య ఉండడం వలన ఆపరేషన్ నిమిత్తం ఇంటికి తాళాలు వేసి ఏప్రిల్ ఎనిమిదో తేదీ ఉదయం భార్యతో కలిసి హైదరాబాదు వెళ్లాడు. తిరిగి ఆదివారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటి ప్రధాన గుమ్మానికి వేసి ఉన్న తాళం కోసి ఉంది. కంగారుపడి తలుపు తీసి చూడగా హాల్లో గోడకి తగిలించి ఉన్న క్రోమా కంపెనీకి చెందిన 43 ఇంచెస్ ఎల్‌ఇడి టీవీ కనిపించలేదు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి రూ.పది వేల విలువైన టీవీని దొంగలించి పోయారని దేవరకొండ సత్యనారాయణ వరప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదుపై హెడ్ కానిస్టేబుల్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడమే లక్ష్యం

ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఆదిత్య డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడమే ఆదిత్య డిగ్రీ కళాశాల లక్ష్యమని ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా వారిని తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా ఆదిత్య డిగ్రీ కళాశాలను సత్రంపాడులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అనుభవం ఉన్న ఫ్యాకల్టీలచే విద్యాబోధన అందించడమే తమ ప్రత్యేకత అని అన్నారు. ఎపి ఐసెట్ ఎంట్రన్స్‌లో మూడో సంవత్సరం బిబిఎ చదువుతున్న కొమ్మిన వెంకటశ్రీ వినోతన 59వ ర్యాంకు సాధించాడని తెలిపారు. బిఎస్‌సి చదువుతున్న వలివెల్ల నవ్య 399వ ర్యాంకు, బివిఎస్ చదువుతున్న షేక్ అమానుల్లా 477వ ర్యాంకు, బిఎస్‌సి చదువుతున్న అబ్దుల్ బీబీ అమీనా 634వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్యాంపస్ ప్లేస్‌మెంట్ ట్రైనింగ్, గవర్నమెంట్ ఎగ్జామ్స్, ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు ఎపి ఐసెట్ ఎంట్రన్స్‌లో మంచి ర్యాంకులు సాధిస్తారని తెలిపారు. ఎపి ఐసెట్ ఎంట్రన్స్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల యాజమాన్యం మెమెంటోలతో సత్కరించినట్లు తెలిపారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డాక్టర్ ఎన్.సుగుణరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బివిఎల్.నాయుడు అభినందించినట్లు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులను జాయిన్ చేసి విద్యార్థుల భవిష్యత్తులకు మంచి పునాదులు వేయాలని కోరారు.

చౌక డిపోల ద్వారా రేషన్ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలులో రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ పున:ప్రారంభ కార్యక్రమంలో ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. రేషన్ షాపులో బియ్యం, పంచదార పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో 65 ఏళ్లు దాటిన వృద్ధులకు, వికలాంగుల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 1,123 రేషన్ దుకాణాల ద్వారా 6,20,146 రైస్ కార్డుదారులు రేషన్ షాపు నుంచి రేషన్ తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శివరామమూర్తి, తహశీల్దార్ రమాదేవి, గ్రామ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : లెప్రసీ వ్యాధితో బాధపడుతున్న వృద్ధులకు ఇంటివద్దకే రేషన్, అంత్యోదయ బియ్యం కార్డు మంజూరు చేసి 35 కేజీల ఉచిత రైస్ ఇవ్వాలని చేబ్రోలుకు చెందిన పితాని సత్యనారాయణ, మరో వ్యక్తి జెసి, ఎంఎల్‌ఎల వద్ద తమ సమస్యలను చెప్పుకున్నారు. అంత్యోదయ కార్డుల కోసం ప్రతిపాదనలు పంపించాలని రెవెన్యూ అధికారులను జెసి ఆదేశించారు. చేబ్రోలు చౌక దుకాణం-38 వద్ద రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు నిర్వహించిన బహిరంగ సభకు సర్పంచి రాంధే లక్ష్మీసునీత అధ్యక్షత వహించగా ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, జెసి ధాత్రిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి శివరామమూర్తి మాట్లాడారు.

జంగారెడ్డిగూడెం : పట్టణంతో పాటు మండలంలో చక్కర దేవరపల్లి గ్రామంలో రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పున:ప్రారంభం కార్యక్రమాన్ని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం పట్టణానికి చెందిన అవుగడ్డ దుర్గారావు అనారోగ్యానికి గురైన కారణంగా వారి కుటుంబానికి ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.

కొయ్యలగూడెం : మండలంలోని పరింపూడి రేషన్ షాపులు 7, 8లో రేషన్ సరుకుల విక్రయ కేంద్రాలను పున:ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చెల్లన్న దొర, విఆర్‌ఒ బట్టు, జనసేన మండలాధ్యక్షుడు తోట రవి, టౌన్ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి గొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముసునూరు : మండలంలోని 16 గ్రామాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా రేషన్ బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీని పున:ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు కొండేటి విజయలక్ష్మి, గద్దల సుహాసిని మోహన్‌రావు, పులిబళ్ల లక్ష్మీ సత్యనారాయణ, పేరం కృష్ణ, నాయకులు దేవినేని డలరామ్, గార్లపాటి నరసింహారావు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి చౌకడిపోలో రేషన్ పంపిణీ పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు పాల్గొని పలువురు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డిపోల్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో రేషన్ పున:ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్, టిడిపి జనసేన మండలాధ్యక్షులు ఎస్.సాయి, పి.రాము, ఎంపిటిసి సభ్యులు నాలి శ్రీను, కూటమి నాయకులు జి.రవి, సత్యనారాయణరాజు, సాంబ, కిరణ్, పుల్లయ్య పాల్గొన్నారు.

ఏలూరు సిటీ : ఏలూరు తంగెళ్లమూడిలోని 126వ నెంబర్ రేషన్ షాపు, కొబ్బరితోట మెయిన్ రోడ్ రామాలయం వద్ద ఉన్న మూడో నెంబర్ రేషన్ షాపు, తూర్పువీధి పోతురాజుబాబు గుడి వద్దనున్న 27వ నెంబర్ రేషన్ షాపు వద్ద నిత్యావసరాల సరుకుల పంపిణీని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గాభవాని పాల్గొన్నారు

పోలవరం : మండల కేంద్రంలో స్థానిక బెస్తావీధి రేషన్ షాపు వద్ద జరిగిన రేషన్ షాపుల పున:ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎపి ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సాయిరాజు, డిప్యూటీ తహశీల్దారు కంభంపాటి శ్రీనివాసరావు, విఆర్‌ఒలు గాంధీ, వినయ్, టిడిపి మండలాధ్యక్షులు బొడ్డు కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు కుంచే దొరబాబ్ పాల్గొన్నారు.

టి.నరసాపురం : టి.నరసాపురం రేషన్ షాపు-1ను తహశీల్దార్ టి.సాయిబాబా ప్రారంభించారు. మండలంలోని వెలగపాడు పంచాయతీలో రేషన్‌షాపును టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షులు ఆడపా నాగరాజు, జోనుబోయిన సోంబాబు, అద్దంకి జగ్గారావు, కొనకళ్ల మోహన్‌కుమార్, సిహెచ్.నవీన్, అనుమోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండవల్లి : మండవల్లిలోని రేషన్ దుకాణాలను భైరవపట్నం గ్రామ ప్రముఖులు చాపరాల దుర్గాప్రసాద్ తహశీల్దార్ గోపాల్, పిడిఎస్ డిప్యూటీ తహశీల్దార్ నెమలి కుమారితో కలిసి దుకాణాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మండా ఝాన్సీ, టిడిపి మండలాధ్యక్షుడు నారగాని నాగేశ్వరరావు(కొండ), ముల్లపూడి సత్తిబాబు, గుడివాడ చిట్టిబాబు, నల్లి బోయిన రాజేష్, చిన్న బాబు శివయ్య, గణేష్ రాజు, గంగినేని వరప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

చింతలపూడి : మండలంలోని ప్రగడవరం, నామవారం, చింతలపూడిలో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడవరం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు.

కలిదిండి : మండలంలోని మట్టగుంటలో రేషన్ దుకాణాన్ని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, కలిదిండిలో టిడిపి మండలాధ్యక్షులు పోకల జోగిరాజు, వెంకటాపురంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి పున:ప్రారంభించారు. సర్పంచి గూడవల్లి శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లంకా రత్నారావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు నున్న రమాదేవి, తహశీల్దార్ రామకృష్ణ పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : పట్టణంలోని 17వ నెంబర్ చౌక డిపో వద్ద ఆదివారం సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బద్రు, పిడిఎస్ డిటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండలంలోని చిగురుకోట గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ ప్రారంభించారు. మండలంలోని వడాలిలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, అల్లూరులో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు కార్డుదారులకు రేషన్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాజశేఖర్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని కేతవరం, తిరుమలదేవిపేట హైస్కూల్ హెచ్‌ఎంలుగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులను యుటిఎఫ్ మండల నాయకులు అభినందనలు తెలిపారు. కేతవరం హైస్కూల్ హెచ్‌ఎంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పూరేటి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా మండలంలోని తిరుమలదేవిపేట హైస్కూల్ హెచ్‌ఎంగా బొర్రంపాలెం హైస్కూల్‌లో పనిచేసిన సిహెచ్.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. వీరివురిని యుటిఎఫ్ మండల నాయకులు కలిసి అభినందించారు. అదేవిధంగా వారిని శాలువాలతో సత్కరించారు. బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని, విద్యార్థుల సంఖ్యతో పాటు నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తామని తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో యుటిఎఫ్ నాయకులు రామాంజిబాబు, కె.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ముసునూరు మండలానికి నూతన ప్రధానోపాధ్యాయులు ం

ముసునూరు : మండలంలోని చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా షేక్ అల్లాబక్షు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పెద్దలతో, తల్లిదండ్రులతో, పాఠశాల సిబ్బందితో సమన్వయం చేసుకుని విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. మండల కేంద్రమైన ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డి.శైలజ నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. వీరిద్దరిని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముసునూరు మండల శాఖ అధ్యక్షుడు పద్మ కిషోర్, ప్రధాన కార్యదర్శి గుడిమళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు గాంగేయుడు, పుల్లయ్య, నారాయణ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

మండవల్లి : మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయులుగా జి.శ్రీనివాసరావు ఆదివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బదిలీల్లో నందివాడలో పనిచేస్తున్న శ్రీనివాసరావును మండవల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన ఈ నెల ఒకటో తేదీన పాఠశాలకు చేరుకుని ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా ఉన్న పివిఎస్‌ఎస్‌జి.ప్రసాద్ మోటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన ఆయనను పాఠశాల సిబ్బంది దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా చేసుకుని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

అవగాహనా ర్యాలీలో దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్

ప్రజాశక్తి - దెందులూరు

డ్రగ్స్ రహిత సమాజ స్థాపన లక్ష్యంగా చేపట్టిన నాషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెదపాడు మండలంలోని వట్లూరు వద్ద ఉన్న సర్ సి ఆర్ ఆర్ మహిళా కళాశాల వద్ద నుంచి ఏలూరు ఇండోర్ స్టేడియం వరకు చేపట్టిన అవగాహనా ర్యాలీని ఆదివారం ఉదయం కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోకపోగా గంజాయి వినియోగం కూడా భారీ స్థాయిలో పెరిగి సమాజంలో అనేక దుష్పరిణామాలకు తావిచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత మత్తు పదార్థాల అక్రమ రవాణాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు వాటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు సైతం ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామాల్లో అక్రమ రవాణా ద్వారా గంజాయిని పొంది గంజాయి వినియోగం చేస్తున్న ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని, అధికారులు గ్రామాల్లో గంజాయి వినియోగాన్ని అక్రమ రవాణాలను పూర్తిస్థాయిలో అరికట్టేలా కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఎస్‌టియు ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రతిఒక్కరూ ఉద్యోగం సాధించే విధంగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని చింతలపూడి ఎంఇఒ ఎస్.కిరణ్‌బాబు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ముప్పిడి శామ్యూల్ అన్నారు. ఎస్‌టియు చింతలపూడి తాలూకా ఆధ్వర్యంలో ఉచితంగా డిఎస్‌సి ఎస్‌జిటి-2025 మోడల్ టెస్ట్‌ను ఆర్య కోచింగ్ సెంటర్‌లో నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కోసం కొన్ని ప్రాముఖ్యమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎస్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుంచి జూనియర్ కాలేజీ పున:ప్రారంభం

ప్రజాశక్తి - ఉంగుటూరు

వేసవి సెలవుల అనంతరం సోమవారం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ పున:ప్రారంభం కానుందని నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బివి.శ్రీనివాస్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి గ్రూపుల్లో చేరాలనుకునే విద్యార్థులు మార్కులలిస్టు, ఆధార్, మూడు పాస్‌పోర్టు ఫొటోలతో రావాల్సిందిగా సూచించారు. అడ్మిట్ అయిన వారికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, జెఇఇ, నీట్ మెటీరియల్‌తో పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE FIRST ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) TANUKU
I.A.No. 140/2022 in O.S.No. 226/2020
Between:
Kovvuri Anasuya(died) & another ...Petitioner/Plaintiff
And
Kovvuri Susrita Reddy & Other ...Defendants/Respondents
R1: Kovvuri Susrita Reddy, D/o. Late Hanumantha Reddy, Ganapathiraju Nagar, Bhimavaram-2, W.G.Dt.,
వాది మరియు పిటీషనర్ తరపున వేయించిన ప్రకటన
ఇందు మూలముగా 1వ రెస్పాండెంట్‌కు పై I.A. No. 140/2022రు L.R. పిటీషనులో కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున ది. 17-06-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ హాజరు అయి అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షములో పిటీషను విచారణ చేసి తీర్మాణం చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గుడిమెట్ల వీర్రెడ్డి
వాది తరపు న్యాయవాది,
తణుకు
ది.01-06-2025
సెల్: 94406 07793

దావా సమను
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 109/2023
Between:
1. ముమ్మిడివరపు వెంకట కృష్ణప్రసాద్ ...వాది
మరియు
1.బండి అమ్మాజి, భర్త : లేటు నాగ వెంకట సత్తిబాబు, ఆఫీస్ ఆఫ్ లేబర్ ఆఫీసర్, సర్కిల్-1, సొసైటీ రోడ్, తణుకు, ప.గో.జిల్లా. ...ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు ది. 19-06-2025 వ తేదీ, ఉ. 10-30 ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, హాజరు అయి, మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలియ పరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
దొండపాటి రంగారావు, B.A., B.L..
డి.డి.వి.కృష్ణారావు, B.Com., LL.M..
స్థలం : కొవ్వూరు, అడ్వకేట్స్- కొవ్వూరు.
తేది : 31-05-2025.

చేవూరులో అన్న సమారాధన

ముదినేపల్లి : మండలంలోని చేవూరు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సమారాధనలో చేవూరు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం వారి కోర్టులో
F.D.P.I.A.No. 4/2023
in O.S.No. 149/2021
Between:
గోకవరపు నాగేశ్వరరావు ...పిటీషనరు/వాది
Vs
నీలపాల శ్రీనివాసరావు ...రెస్పాండెంట్/ప్రతివాది
రెస్పాండెంట్/ప్రతివాది :
శ్రీ నీలపాల శ్రీనివాసరావు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు: 44 సం.లు, డోర్ నెం: 1-137, రామసింగవరం, ద్వారకాతిరుమల మండలం.
పై నంబరు దావాలో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు తెలియచేయునది యేమనగా:
పై నంబరు పిటీషనులో పిటిషనరు/వాది గారు పిటీషనులో పరిహారము నిమిత్తం శ్రీ కోర్టు వారి యెదుట పిటీషను వేసి ఉన్నారు. సదరు పిటీషనులో మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినా మీరు తీసుకోనందున, మీ హాజరు నిమిత్తం ది. 25-06-2025వ సం.రం తేదికి వాయిదా వేసినారు. కనుక ఆరోజు అనగా ది. 25-06-2025వ సం.రం తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు పైన తెలిపిన శ్రీకోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ తరపు సమాధానము దాఖలు చేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
Sri P.S.R.K. లక్ష్మణరావు, B.A.B.L.,
అడ్వకేటు,
జంగారెడ్డిగూడెం
ది.01-06-2025
జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా
సెల్: 94403 28779

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, WEST GODAVIRI DISTRICT
A.A.C.F.No.62/2024
Between:
ARUMILLI CHITS PRIVATE LIMITED., Represented by its Foreman, Arumilli Venkateswara Rao, Tanuku. ...Disputant
And
Jakkamsetti Mavulleswara Rao & Others Tanuku. ...Opponents
Notice to Opponents 1 to 3
1. Jakkamsetti Mavulleswara Rao, S/o. Suryanarayana Murthy, R/o. D.No. 25-13-25, Yaramilli Vari Street, Ward-18, State bank Road, Tanuku, West Godavari District.
2. Jakkamsetti Naga Padma, W/o. Mavulleswara Rao, R/o. D.No. 25-13-25, Yaramilli Vari Street, Ward-18, State bank Road, Tanuku, West Godavari District.
3. Kanikalla Sathish, S/o. Sattitaju, R/o. D.No. 4-73/5, Sriram Nagar, Pydiparru, Tanuku Mandal, West Godavari District.
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to 24-06-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on 24-06-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
B.H. SUBBARAJU,
Tanuku
Advocate
Date: 31-05-2025
Tanuku

నోటీసు (ప్రకటన)
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా
ఐ.ఏ.నెం: 731/2024
ఓ.యస్.నెం. 91/2024
బిట్వీన్:
వల్లెపు వెంకన్న ...వాది
మరియు
అల్లూరి సత్తిబాబు (అలియాస్) సత్యనారాయణ వగైరాలు మరియు ఇద్దరు ...ప్రతివాదులు
అల్లూరి సత్తిబాబు (అలియాస్) సత్యనారాయణ S/o. (లేటు) రాఘవరావు, D.No: 5-36, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, రాఘవరావుగారి వీధి, కన్నాపురం (V), (Post), కన్నాపురం, కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. మాది రాజారావు, S/o. భూమయ్య, తంగెళ్ళగూడెం (V), దిప్పకాయలపాడు (Post), కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. పదిలం సత్తియ్య, S/o. వెంకన్న, గొల్లలవీధి, దిప్పకాయలపాడు (V) (Post), కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
D-1: అల్లూరి సత్తిబాబు (అలియాస్) సత్యనారాయణ S/o. (లేటు) రాఘవరావు, D.No: 5-36, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, రాఘవరావుగారి వీధి, కన్నాపురం (V), కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
అను వారికి ఇందుమూలముగా మీకు వాది తరపున తెలియచేయునది ఏమనగా పై దావాలోని మీరు ప్రతివాదిగా వున్నారనియు వాది అనగా వల్లెపు వెంకన్న (లేటు) బాబూరావు, కన్నాపురం వారు మీకు (వ్యతిరేకముగా) మరియు ఇద్దరు వ్యక్తులపై అనగా మీతో కలిపి మొత్తం ముగ్గురు ప్రతివాదులపై జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పర్మినెంట్ ఇంజక్షన్ దావా ది. 02-07-2024 న వేసి యున్నారు. తదుపరి వాయిదా తేది. 02-07-2025వ తేదీన ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు (న్యాయవాది) గారి ద్వారా హాజరు అయి మీకు గల అభ్యంతరములు తెలియపర్చగలరు. లేని యెడల మీకు పరోక్షమున సదరు దావా పరిష్కరించబడును. అని తెలియజేయడమైనది.
ఏలేటి వెంకటేష్ M.A.B.L.,
అడ్వకేట్
కొయ్యలగూడెం
కొయ్యలగూడెం (పోస్ట్) (మండలం)
తేది:01-06-2025
పిన్ కోడ్: 534312
ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 96409 99092